విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 28, ఆగస్టు 2024

అనంత కరువు జిల్లాను ఆదుకోండి..

- హెచ్ ఎల్ సి వాటాను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ వినోద్ కుమార్‌కు సీపీఐ నాయకులు వినతి

విశాలాంధ్ర-అనంతపురం : తుంగభద్ర జలాశయం నుంచి అనంత కరువు జిల్లాను ఆదుకోవడానికి హెచ్ఎల్సి నీటి వాటాను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మంగళవారం కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగభద్ర జలాశయంలో క్రష్ గేట్లు 20 అడుగుల ఎత్తు, 60 అడుగుల వెడల్పుతో 33 గేట్లు ఉన్నాయని, బెడ్ లెవల్ 1613 నుండి ఎత్తు 1633 అడుగుల వద్ద నీటి నిల్వ సామర్థ్యం 105 టిఎంసీలు. ఈ పరిస్థితులలో జలాశయం పూర్తిగా నిండితే అలల తాకిడికి నీరు కట్టపైకి వస్తున్నదని అందువల్ల 20 అడుగులు ఎత్తుగా వున్న క్రష్ గేట్లును ఒక అడుగు పెంచేందుకు తుంగభద్ర బోర్డు అధికారులను, సి.డబ్ల్యు.సిని అనుమతి కోరామన్నారు. దానికి సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతి నివ్వగా 2023లో గేట్ల ఎత్తు ఒక అడుగు పెంచినట్లు తెలిసిందన్నారు. ఒక అడుగు ఎత్తు పెంచినందువల్ల సుమారు 20 టి.యం.సిలు నీటి నిల్వ పెరిగి ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ ఎత్తు పెరిగిన విషయం తుంగభద్ర బోర్డు అధికారులు గోప్యంగా ఎందుకు ఉంచుతున్నారో అర్థం కావడం లేదన్నారు. నీటి నిల్వ సామర్థ్యం పెరిగివుంటే దానిని మూడు రాష్ట్రాలకు దామాషా ప్రకారం పంపకాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

తుంగభద్ర జలాశయం ఎత్తు పెరిగిన సమస్యల పైన తమరు బోర్డు అధికారులతో సమీక్ష నిర్వహించి హెచ్.ఎల్.సికి వచ్చే నీటి వాటాను కూడా పెంచుటకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయంపై హెచ్ఎల్సి, ఎస్ఇతో మాట్లాడతానని చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, మల్లికార్జున కార్యదర్శివర్గ సభ్యులు రాజారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యుడు లింగమయ్య, సంతోష్‌కుమార్, జిల్లా నాయకులు ఆనంద్ నాయకులు దేవ తదితరులు పాల్గొన్నారు.

అమృత్ పనులను వేగవంతం చేయాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం : జిల్లాలో అమృత్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్.వి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ హెల్త్ శాఖ పరిధిలో చేపట్టిన అమృత్ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ 1.0 కింద చేపట్టిన పనులను వేగంగా చేయాలని, అమృత్ 2.0 కింద చేపట్టిన పనులను వెంటనే గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. భారత ప్రభుత్వం అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (అమృత్)ను ప్రారంభించిందని, ముఖ్యంగా పట్టణ పేదలు మరియు ప్రజలందరికీ జీవన నాణ్యతను మెరుగుపరిచేందుకు నీటి సరఫరా, మురుగునీటి పారుదల, పట్టణ రవాణా, పార్కులు వంటి ప్రాథమిక పౌర సౌకర్యాలను అందించే లక్ష్యంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, పనులను పూర్తి చేయడంపై దృష్టి సారించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. అమృత్ 2016-20 కింద అనంతపురం, గుంతకల్లు, తాడిపత్రి మున్సిపాలిటీలలో రూ.265 కోట పనులు చేపట్టగా, వాటిని వేగంగా చేపట్టాలన్నారు. అమృత్ 2.0 కింద అనంతపురం నగరపాలక సంస్థ, తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుత్తి మున్సిపాలిటీలలో వివిధ రకాల అభివృద్ధి పనులకు రూ.283.89 కోట్ల నిధులు మంజూరు కాగా, ఆయా పనులను ప్రాధాన్యత క్రమంగా గ్రౌండ్ చేసి త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి పనులకు ప్రాధాన్యత ఇచ్చి పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, నగర పాలక సంస్థ కమిషనర్ పివివిఎస్ మూర్తి, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్ చంద్ర, ఏపీఎస్పీడిసీఎల్ ఎస్ఈ సంపత్‌కుమార్, హార్టికల్చర్ డీడీ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పున: ప్రారంభించాలి..

ఏఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-గుత్తి (గుంతకల్): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పునర ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి అఖిల్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులు ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శి వినోద్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వస్తువులు కల్పించాలని, సైన్స్ ల్యాబ్స్‌లో ఉపయోగపడే పరికరాలను ఇవ్వాలని, సబ్జెక్టుకు అనుగుణంగా అధ్యాపకులను కేటాయించాలని, మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేయాలని కోరారు. అనంతరం కళాశాల అధ్యక్ష, కార్యదర్శిగా గణేష్ శిక్షావలిని ఎంపిక చేశారు.కార్యవర్గ సభ్యులుగా 21మంది సమితి సభ్యులుగా 57 మందిని ఎన్నుకున్నారు. మహిళా కమిటి కూడా ఎన్నుకున్నారు. మహిళా కమిటి అధ్యక్ష కార్యదర్శులు చిట్టి నందినిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి రోహిత్, పట్టణ నాయకులు రాజేష్, మధు, లోకేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

5కె రెడ్ రన్ మారథాన్ విజయవంతం చేయండి...

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 29న ఎయిడ్స్ నియంత్రణలో బాగంగా అవగాహన కల్పిస్తూ చేపట్టనున్న 5 కె రెడ్ రన్ మారథాన్ విజయవంతం చేయాలని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అదికారి డా. అనుపమ జేమ్స్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ మారథాన్ నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. 5 కె రెడ్ రన్ మారథాన్ ఈ నెల 29న ఉదయం 6.30 గంటలకు ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ నుంచి ప్రారంభమై టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, సర్వజన ఆసుపత్రి, కోర్టు రోడ్డు మీదుగా తిరిగి ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ చేరుకుంటుందని తెలియజేశారు. 17-25 ఏళ్ల పురుషులు,స్త్రీలు, ట్రాన్స్ జెండర్స్ విద్యార్థులు, రెడ్ రిబ్బన్ క్లబ్ మెంబర్స్ ఇందులో పాల్గొనటానికి అర్హులు అన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. కళాశాలల ప్రిన్సిపల్ వద్ద నుంచి ధృవీకరణ పొంది మారథాన్‌లో పాల్గొనాలని సూచించారు.

ఎమ్మెల్యే కాలువపై నిందలు వేస్తే సహించం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులపై లేనిపోని ఆరోపనలు చేస్తే సహించేది లేదని టీడీపీ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి అన్నారు. మంగళశారం మండలంలోని శివలింగ స్వామి మఠంలో టీడీపీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ యధావిధిగా ఎమ్మెల్యే దోచుకుని తిన్నారని, దుష్ప్రచారం చేశారంటే ఖబర్దార్ అని వైసిపి నాయకులనుహెచ్చరించారు. వాట్సాప్‌లో వచ్చిన వార్తను గమనించిన టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డికి పిర్యాదు చేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నాగలి రాజు, శ్రీరాములు, ఎంపిటిసి మొండి మల్లీ కార్జున, మాకని వెంకటేశ్, తిప్పేస్వామి, వన్నూరు స్వామి, బోయ నాగ పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి..

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ఎస్సీ హాస్టల్ వార్డెన్ జగన్నాథ్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మెనూ ప్రకారం భోజనాలను వడ్డించడం లేదని వార్డెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక ఏఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయం ముందు జీవీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే పురుషోత్తం, ఆధ్వర్యంలోఆందోళన నిర్వహించారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించకుండా మార్కెట్లో తక్కువ ధరలకు చెడిపోయిన కూరగాయలను తీసుకొచ్చి వడ్డిస్తున్నారని దీనివల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. పౌష్టికా ఆహారాలైన చికెన్,కోడిగుడ్డు, అరటి పండ్లను కూడా అందించడం లేదని పేర్కొన్నారు. హాస్టల్ కి కూడా రెగ్యులర్ గా రావడం లేదని విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్ పై జిల్లా ఉన్నతస్థాయి అధికారులు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

వంక ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

సీపీఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య..

విశాలాంధ్ర-తాడిపత్రి : వంకను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య.. ఉప తాసిల్దార్ ఆంజనేయ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సజ్జలదిన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో సర్వేనెంబర్ 786గల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారు. ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలన్నారు. ఈ వాగు హై స్కూల్ సమీపంలో ఉన్నది. ఈ వాగును కొందరు వ్యక్తులు పూడ్చివేయడం వలన దగ్గర్లో హై స్కూల్ కు ముప్పు ఉన్నది. ఈ వాగు వర్షం నీరు పెద్ద ఎత్తున ప్రవహిస్తే హై స్కూల్, సజ్జలదిన్నె గ్రామంలోకి ఆ ప్రవాహం వచ్చే ప్రమాదం ఉన్నది. కనుక ఈ వాగును ఆక్రమణకు గురైనది ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలియ జేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు నారాయణరెడ్డి, బాల నాయుడు, గోపాల్ మదన్ పాల్గొన్నారు.

హంద్రీనీవా కాల్వ ద్వారా సాగు,తాగునీరు అందించాలి..

విశాలాంధ్ర-గుత్తి (గుంతకల్ గ్రామీణం) : మండలంలోని గ్రామాలకు హంద్రీ నీవా నుండి మద్దికేరి, ఎడవల్లి, కొత్తపల్లి గ్రామాల మీదుగా గుంతకల్ మండలంలోని గుండాల తండా, మొలకలపెంట తండా, ములకలపెంట, కొంగనపల్లి, శంకరబండ మీదుగా గ్రామాల పొలాలకు సాగునీరు తాగునీరు అందిస్తూ వైటి చెరువుకు చేరే విధంగా పనులు ప్రారంభిస్తే ఎనిమిది గ్రామాల రైతుల వలసలు, ఆత్మహత్యలు నిలిచి స్థానికంగా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని సీపీఐ నాయకులు అన్నారు. మంగళవారం హంద్రీనీవా కాలువను అసిస్టెంట్ ఇంజనీర్ హరిప్రసాద్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు యదవ్ కొత్తపల్లి ఎంపీటీసీ రంగస్వామి, మొలకలపెంట దండుగోవిందు పరిశీలించారు. అనంతరం ఎనిమిది గ్రామాల రైతులతో గురుప్రసాద్ మాట్లాడుతూ మీ గ్రామాలకు ఇతర వంకల నుండి నీరు లేదా హంద్రీనీవా నీరు రావడానికి అవకాశాలు ఉన్నాయా? అని క్షేత్ర స్థాయిలో రిశీలిస్తామన్నారు. అధికారులను సంప్రదించి పొలాలకు నీరు అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఏఐటీయూసీ మండల నాయకులు మల్లయ్య, గ్రామాల రైతులు రంగనాయకులు, రంగస్వామి, కార్తీక్, చెన్నకేశవులు పాల్గొన్నారు.

పారదర్శకంగా బదిలీలు నిర్వహించాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో ఉద్యోగుల బదిలీల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ బదిలీలు - 2024పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఉద్యోగుల బదిలీలు చేపట్టాలన్నారు. నిబంధనలను ఎక్కడా ఉల్లంఘించరాదని, ప్రభుత్వ నిబంధనలపై అవగాహన లేనివారు అవగాహన కల్పించుకోవాలన్నారు. రోజువారీగా ఆయా శాఖల అధికారులతో ఇంటరాక్ట్ అయి బదిలీల ప్రక్రియను చేపట్టాలని జేసికి సూచించారు. ప్రతి ఒక్కరికీ నమ్మకం కలిగించేలా బదిలీలు చేపట్టాలన్నారు. ఈ ప్రక్రియపై వచ్చే ప్రతి గ్రీవెన్స్ కి లిఖిత పూర్వకంగా జవాబు ఇవ్వాలన్నారు. క్యాడర్ వారిగా జాబితా తయారు చేయాలని, ఖాళీల వివరాలు ప్రదర్శించాలని, దానిపైన అబ్జెక్షన్స్ స్వీకరించాలని, ఈ ప్రక్రియలో మానవత్వం కోణాన్ని మర్చిపోరాదన్నారు. ఖాళీలను నోటీస్ బోర్డ్ లో అతికించాలని, ఉద్యోగుల వారీగా మెయిల్ ఐడికి పంపించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ జి. రామకృష్ణారెడ్డి, జడ్పీ సీఈవో ఓబులమ్మ, డిటిసి వీర్రాజు, డిపిఓ ప్రభాకర్ రావు, పరిశ్రమల శాఖ జిల్లా అధికారి జి.నాగరాజారావు, మైన్స్ డిడి నాగయ్య, పీఆర్ ఎస్ఈ కెవికెవి. ప్రసాద్, డీఎస్ఓ శోభారాణి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, కలెక్టరేట్ ఏవో జి.మారుతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాత పెన్షన్‌ను అమలు చేయాలి

ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన యుపిఎస్ పథకం వల్ల ఉపాధ్యాయులకు కొత్తగా వచ్చే ప్రయోజనం ఏమీలేదని పేర్కొన్నారు. రాష్ట్రాలు కూడా అమలు చేసుకోవచ్చని చెప్పడం.. సరైన విధానం కాదన్నారు. సుదీర్ఘ సేవలను ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉంటూ ప్రజలకు నిస్వార్థ సేవలను అందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ సమయంలో గౌరవప్రదంగా జీవించాలి, భరోసాగా పింఛన్ ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి కె చంద్రశేఖర్, కౌన్సిలర్ కృష్ణమోహన్, ఎస్ సురేష్ బాబు, మున్సిపల్ ఉపాధ్యాయ కన్వీనర్ ఫణి భూషణ్, రాజు శేఖర్ ,రవి, బాబ్జి నాయక్ పాల్గొన్నారు.

కోల్‌కత్తా సంఘటనను నిరసిస్తూ నిరసన

నిరసన తెలుపుతున్న పీవీకేకే కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: పశ్చిమ బెంగాల్ రాజధాని కలకత్తా లోని ఆర్ జీ కార్ ప్రభుత్వ వైద్య కళాశాలలో పీజీ రెండవ సంవత్సరం చదువుతున్న ట్రైనీ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం పట్ల పీవీకేకే డిప్లొమా కళాశాలలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీను పీవీకేకే డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్, డా.వైభవ్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, విద్యార్థులు, అధ్యాపక బృందం చేపట్టారు. దోషులను తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్యానర్లు, క్యాండిల్స్‌తో సంతాపం ఘటించారు. ప్రిన్సిపాల్ వైభవ్ మాట్లాడుతూ "ఇలాంటి ఘటనలు సమాజంలో ఉన్న భద్రతా లోపాలను వెలుగు లోనికి తీసుకు వస్తున్నాయి. మహిళలపై దాడులు తక్షణమే ఆగాలి" అని తెలిపారు.

యూపీపీఎస్సీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : యూపీఎస్సీ నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ కంబైన్డ్ డిఫెన్స్ అకాడమీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రధాన బిల్డింగ్‌లో సెప్టెంబర్ 1వ తేదీన కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్-2, 2014 పరీక్షలకు సంబంధించి ఉదయం 9:00 గంటల నుంచి 11:00 గంటల వరకు పేపర్ 1 ఇంగ్లీషు పరీక్ష, మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు పేపర్ 2 జనరల్ నాలెడ్జ్ పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు పేపర్ 3 ఎలిమెంటరీ మ్యాథమెటిక్స్ పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతపురం కె.ఎస్.ఆర్ గవర్నమెంట్ యూజీ పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్ కళాశాలలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ నావల్ అకాడమీ ఎగ్జామినేషన్-2, 2014 పరీక్షలకు సంబంధించి ఉదయం 10:00 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ 1 మ్యాథమెటిక్స్ పరీక్ష, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు పేపర్ టు జనరల్ అబిలిటీ టెస్ట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 238 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. పరీక్షలకు వెన్యూ సూపర్వైజర్లు, లోకల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లను, రూట్ ఆఫీసర్లను నియమించామన్నారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మెడికల్ టీంలు సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి ప్రవేశం సెషన్ ప్రారంభానికి 30 నిమిషాల ముందు ముగుస్తుందన్నారు. మొబైల్ ఫోన్లు/ఐ.టి. గాడ్జెట్‌లు /డిజిటల్ వాచీలకు అనుమతి లేదన్నారు. సమావేశంలో డీఆర్ఓ జి.రామకృష్ణా రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డీఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, గ్రౌండ్ వాటర్ డీడీ తిప్పేస్వామి పాల్గొన్నారు.

క్రీడా మైదానం జీవిత పాఠాలను నేర్పిస్తుంది..

జేఎన్టీయూ వీసీ సుదర్శన్ రావు..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: క్రీడా మైదానము జీవిత పాఠాలను నేర్పుతోందని జేఎన్టీయూఏ వీసీ ఆచార్య సుదర్శన్ రావు పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం జేఎన్టీయూ ఈ ఈ ఈ సెమినార్ హాల్లో యూనివర్సిటీ అనుబంధ ఫిజికల్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ.. క్రీడలలోను, యోగాలో విద్యార్థులలో శిక్షణను ఇచ్చి వారిలోని ప్రతిభను వెలికి తీయాలని ఫిజికల్ డైరెక్టర్లకు సూచించారు.నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ -2020 క్రీడలను సిలబస్ భాగంగా చేర్చాలని తెలిపారు.

క్రీడలు విజయ స్వప్నాలు.... క్రీడలు విజయ స్వప్నాలని.. వాటిని సొంతం చేసుకునేందుకు నిరంతర సాధన, ఓర్పు, పట్టుదల, స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పుతోందని రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య అన్నారు. విద్యార్థులలోని ఆసక్తిని గమనిస్తూ.. ఫిజికల్ డైరెక్టర్స్ వారి ప్రతిభకు పదును పెట్టి విశ్వవిద్యాలయం కీర్తిని ఇనుమడింప చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర , స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరి బి.జోజిరెడ్డి, డా ఎం. రామ శేఖర రెడ్డి, వ్యాయామ అధ్యాపకులు పాల్గొన్నారు.

కుష్టును తొలిదశలోనే గుర్తిస్తే నయం చేయొచ్చు..

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు కుష్టు వ్యాధి విభాగం జిల్లా అధికారి డా అనుపమ జేమ్స్ అధ్యక్షతన జిల్లాలోని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లకు నెలవారీ సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల పరిధి నందు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించుటకు గత మాసం 18 వ తేదీ నుండి జరిగిన సర్వే ద్వారా 63 కొత్త కేసులను గుర్తించామని కొత్త కేసు లనింటికి మందులను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క కేసును తొలిదశలోనే గుర్తించడం వల్ల. అంగవైకల్యం నుంచి రక్షించవచ్చని కొత్త కేసు వచ్చిన చోట ఫోకల్ సర్వే నిర్వహించాలని అని పేర్కొన్నారు. కుష్టు వ్యాధి గురించి ప్రజలకు ఉన్న అనుమానాలు అపోహలు ను అవగాహనా కార్యక్రమాలు ద్వారా తొలగించాలని తెలిపారు. ముఖ్యంగా కుష్టు వ్యాధి అతి సాధారణమైనదని. కుష్టు వ్యాధి ఏ దశలో వున్నా 6 నెలలు, లేదా 12 నెలలు. బహుళ ఔసుధ చికిత్సతో నయమతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల నందు మందులు ఉచితంగా అందిస్తామన్నారు. కుష్టు వ్యాధి వల్ల స్పర్శ కోల్పోయి అంగవైకల్యం ఏర్పడిన అందరికి శస్త్ర చికిత్సలు ద్వారా నయం చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశం నందు సిబ్బంది డా.శివారెడ్డి, పారామెడికల్. అధికారి. నాగన్న, హెచ్ఈఓ. సత్యనారాయణ, పారామెడికల్ అధికారులు, రాముడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థి మృతిపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: అనంతపురం నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న బీసీ వసతి గృహంలో తేజ్ విద్యార్థి మృతిపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ కు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి వినతిపత్రాన్ని అందజేశారు. బాత్రూంలో అనుమానాస్పదంగా ఉరి వేసుకున్న ఘటన పలు అనుమానాలకు తావిస్తూ ఉందన్నారు. విద్యార్థి తల్లిదండ్రులకు భరోసాగా ఏఐఎస్ఎఫ్ నిలిచి.. కుటుంబంతో కలిసి 4 పట్టణంలో పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు చేయించడం జరిగింది అన్నారు. వసతి గృహాల్లో విద్యార్థుల పరిస్థితులపై నిరంతరం ఆరా పరిస్థితులపై అధికారులు నిర్లక్ష్యం వైఖరి నిదర్శనంగా నిలుస్తూ ఉందన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన బిఎం నాదల్

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: నియోజకవర్గం కర్ణాటక సరిహద్దుల లో ఉన్నవారు కరువు కాటకాలతో తల్ల డిల్లుతున్నారని బి.ఎం.నాదల్ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల మేరకు.అభివృద్ధి లేక, వ్యాపారాలు లేక, కరువుతో పంటలు రాని పరిస్థితి ప్రజలు, యువత, టైలరింగ్, కే నమ్ముకున్నారని అన్నారు. డి.హీరహాల్ మండలం, ఓబులాపురం గనులతో ఉంతకల్లు రిజర్వాయర్ నీటి ద్వారా రాయదుర్గం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చెయ్యాలని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని, యువతకు ఉపాధి కల్పించాలని, తెలిపారు. రాయదుర్గం స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు కేంద్ర కేబినెట్ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్మిక మంత్రులు వసంత్ శెట్టి , జాతీయ టిడిపి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తించడం జరిగిందన్నారు. ప్రైవేటు స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకై సహకరిస్తానని రాయదుర్గం యువతకు బి ఎం నాదే ఆలీ(నాదల్)కు భరోసా తెలియజేశారు. త్వరలో నాదల్ ఢిల్లీ పర్యటన చేపడుతారని తెలియజేశారు.

సిఐ లక్ష్మీకాంత్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి, జనసేనా నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి, టిడిపి, జనసేన నాయకులతో కలసి సిఐ లక్ష్మీకాంత్ రెడ్డిని సస్పెండ్ చేయాలని, ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని, సిఐ డౌన్ డౌన్ అని నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ఎమ్మెల్యే జేసీ. అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని పలుమార్లు పోలీసులకు, మైనింగ్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో తమ కార్యకర్తలే సోమవారం అర్ధరాత్రి సమయంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు, టిప్పర్లను పట్టించారు. ఇప్పటికి కేసు నమోదు ఎందుకు చేయలేదో, అంత్రయమే మిటోనని, అక్రమ ఇసుక రవాణాదారులతో లంచం తీసుకున్నారా అని విమర్శించారు. ఈ విషయంపై సీఐ లక్ష్మీకాంత్ రెడ్డితో ఫోన్లో మాట్లాడాను, కానీ సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి పొంతన లేని సమాధానం చెప్పారు. వెంటనే సీఐ లక్ష్మీకాంత రెడ్డిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు.

సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనాలు

విశాలాంధ్ర-కూడేరు : 80 శాతం సబ్సిడీతో కూడేరు వివిధ మండల రైతు సేవాకేంద్రాల పరిధిలోని రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు అందిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఏఈఓ శైలజ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 2024 సంవత్సరం ఖరీఫ్ సీజన్ జూలై నెలలో వర్షాభావం వల్ల ఎలాంటి పంటను వేయని రైతులకు 80 శాతం సబ్సిడీతో ఉలవలు, జొన్నలు, కొర్రల విత్తనం కోసం రైతు సేవకేంద్రలలో. అందసేస్తున్నట్లు తెలిపారు. ఆధార్, పట్టాదార్, పాన్ వివరాలతో సంప్రదించాలన్నారు. ఉలవ విత్తనం 1 ఎకరాలోపు వున్న రైతుకు 10 కేజీలు రూ.174లతోను, 1-2 ఎకరాలు వున్న రైతుకు 20 కేజీలను రూ.348లకు, 2-3 ఎకరాలు వున్న రైతులకు 30 కేజీలను రూ.522లకు, 3-4 ఎకరాల రైతులకు 40 కేజీలను రూ.696లకు, 4 నుండి 5 ఎకరాలు వున్న రైతులకు 50 కేజీల ఉలవ విత్తనం రూ.870లు చెల్లించి రైతు సేవా కేంద్రాల్లో బుధవారం నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 28, ఆగస్టు 2024

విద్యార్థి సమస్యల పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

జాతీయ మాజీ ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: విద్యార్థి సమస్యల పరిష్కరిం చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని జాతీయ మాజీ ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న విద్యారంగా సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న బుక్కపట్నంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏళ్లు గడుస్తున్న నిర్మాణానికే పరిమితమైంది తప్ప ఇంతవరకు పూర్తి చేయలేకపోతు న్నారన్నారు. ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఏఐఎస్ఎఫ్, సీపీఐ పార్టీ మద్దతు తీసుకొని ఉద్యమాలు చేపడతామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్లజోడు పవన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఆఫీస్ బేరర్స్ అరుణ్, మహేంద్ర, మూర్తి నాయకులు దేవా, పవన్, గణేష్ పాల్గొన్నారు.

భూ బాధితుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: భూ బాధితులు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం గణేష్ కూడలిలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఈ మేరకు గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వేమయ్యయాదవ్ మాట్లాడుతూ జిల్లా నుంచి భూ కబ్జాలకు గురైన బాధితులు విజయవాడలో ఈనెల 28న భూసదస్సులో పాల్గొనా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూములు స్థలాలు కోల్పోయిన బాధితులు తప్పనిసరిగా సదస్సులో పాల్గొంటే వారికి సిపిఐ అండగా నిలబడి న్యాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్, సిపిఐ నాయకులు షేక్షావలి, వెంకటరమణ, గంగాద్రి పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే చర్యలు

- పురుగులు పట్టిన బియ్యం ఎందుకు ఉన్నాయి..
- గురుకుల పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం
- రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మంత్రి సవిత..

విశాలాంధ్ర-లేపాక్షి : గురుకుల పాఠశాలకు ప్రభుత్వం నుండి అన్ని అందుతున్నప్పటికీ ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల పట్ల బాధ్యత లేకుండా పురుగులు పట్టిన బియ్యాన్ని ఎందుకు వాడుతున్నారని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మంత్రి సవిత గురుకుల పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మధ్యాహ్నం లేపాక్షి లోని గురుకుల పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసింది పాఠశాలలో కి రాగానే మురుకుదొడ్లు విద్యార్థులు ఉండే హాస్టల్లోనే ప్రతి గదిని క్షుణ్ణంగా పరిశీలించి గదుల్లో ఫ్యాన్లు ఎందుకు లేవని కనీసం పిల్లలు బట్టలు అరవేయడానికి కూడా ఇక్కడ తాడు లేక నిద్రించే గదులపై ఆరేసుకోవడమేం టని ఆరా తీసింది మురుగుదొడ్ల నిర్వహణ అధ్వానంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేసింది. అనంతరం వంటగదికి చేరుకొని అక్కడున్న సరుకులను భోజనానికి ఉపయో గించే సామాగ్రి భోజన నాణ్యతను పరిశీలించారు. పురుగులు పట్టిన బియ్యాన్ని గమనించిన ఆమె ఇక్కడ ఎందుకు ఉండవలసి వచ్చింది ఈ పురుగులు పట్టిన బియ్యం అని ప్రశ్నించడంతో సమాధానం లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్కడ నుండే బీసీ వెల్ఫేర్ కమిషనర్‌కు ఫోన్‌చేసి స్కూల్ నిర్వహణపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఒక్కో గదిలో ఎక్కువ మంది విద్యార్థులు ఉంటున్నారని కనీస వసతులు లేకపోతే పిల్లల భవిష్యత్తు ఎలా అని ఆరా తీసింది. అనంతరం తాగునీటి ప్లాంట్ ను పరిశీలించిన ఆమె పాచి పట్టడంతో మీ పిల్లలకు ఇలాగానే నీటిని అందజేస్తారని మండి పడింది. పాఠశాలలో నిర్వహించే రికార్డులు సరిలేవని వెంటనే సరిచూసుకోవాలని సూచించింది. కొంతమంది విద్యార్థులకు ఆరోగ్యం బాగాలేక చికిత్స తీసుకుంటున్న వారిని పరామర్శించి తల్లిదండ్రులకు తెలియజేయడమే కాకుండా మంచి చికిత్స చేయించాలని ఆదేశించింది. అనంతరం ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థు లను ప్రత్యేకంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పరిస్థితు ల్లోనూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పు అని హెచ్చరించింది. అనంతరం మండల కన్వీనర్ జయప్ప మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్‌లకు అప్పుడప్పుడు ఈ స్కూల్‌ను పరిశీ లించాలని ఇప్పుడు చూసిన సమస్యను ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలని తెలియజేసింది. ప్రిన్సిపల్ సుందర్రాజు పోలీస్ సిబ్బంది రెవెన్యూ తెలుగు పాల్గొన్నారు.

కలకత్తా డాక్టర్ హంతకులను శిక్షించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: కలకత్తాలోని ఓ మహిళ డాక్టర్ హత్యాచారం దారుణమని నిందితున్ని కఠినంగా కోర్టు వారు శిక్షించాలని పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మానస నృత్య కళా కేంద్రం గురువు మానసతో పాటు పలువురు శిష్యులు తెలిపారు. మంగళవారం పట్టణంలో వారు కొవ్వొత్తు లతో ర్యాలీ నిర్వహించి సంతాపాన్ని తెలిపారు. అనంతరం మానస మాట్లాడుతూ అందరి జీవితాలలో వెలుగు నింపే డాక్టర్ జీవితంలో, చీకటి నింపిన నీచులు మధోన్మాదులు ఆకృత్యానికి నిరసనగా ఈ ర్యాలీని నిర్వహిం చామని తెలిపారు. ఈ ర్యాలీలో ఎస్బిఐ కాలనీ నుంచి కళాజ్యోతి వరకు చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొని తమ బాధను వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, మహిళల భద్రత విషయంలో నిర్భయ చట్టాలు, దిశా చట్టాలు కఠినతరంగా అమలు చేయాలని కోరారు.

అకట్టుకున్న నృత్య నాటకం..

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరంలోని శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలా జీ, కమలా బాలాజీ, రామలా లిత్యా శిష్య బృందం 25 మంది మైసూర్ లోని దత్త పీఠం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి ఆశ్రమంలో శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా కృష్ణం వందే జగద్గురుం అనే కూచిపూడి నృత్య నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ధర్మవరం దత్త శివ ఆధ్వర్యంలో నిర్వహించామని గురువు బాబు బాలాజీ తెలిపారు. ఈ నాటిక ప్రదర్శన స్వామీజీతో పాటు వందలాదిమంది భక్తులను విశేషం గా ఆకట్టుకుంది. తదుపరి గురువులను శిష్యులను సచ్చిదానంద స్వామీజీ అభినందించి జ్ఞాపికలను అందజేశారు. నాట్య గ్రంథమును గురువులను స్వామీజీ సత్కరించారు. శ్రీలలిత నాట్య కళానికేతన్ గురువులు వారి శిష్య బృందంను అధికారులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని యాదవ వీధిలో శ్రీ జయ కృష్ణ స్వామి దేవస్థానంలో మంగళవారం కమిటీ ఆధ్వ ర్యంలో కృష్ణాష్టమి జన్మా ష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. జయకృష్ణ స్వామి దేవ స్థానం కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. తొలుత అర్చకులు అర్చనలు అభిషేకా లను, గోపూజలను నిర్వహించారు. శ్రీకృష్ణుని వివిధ పూలలతో అలంకరిం చిన వైనం విశేషంగా ఆకట్టుకుంది. దాదాపు 50 మంది చిన్నా రులు శ్రీకృష్ణుడు, గోపికలు, రాధా, వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ముగ్దున్ని చేశాయి. ముఖ్యం గా ఉట్టి కొట్టే కార్యక్రమం అందర్నీ ఎంతగానో ఉత్సాహపరిచింది. అనంతరం పట్టణ పురవీధుల్లో స్వామివారిని ప్రత్యేక పల్లకిలో ఆసీనులు చేసి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ప్రతిభ కలిగిన వేషధారణ వారికి బహుమ తులను పంచి పెట్టారు. వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమంలో జై కృష్ణ స్వామి దేవస్థానం అధ్యక్షులు డాక్టర్ వివేక్‌తో పాటు నాగరాజు, నాగేంద్ర, కేశవ, పోతులయ్య, శ్రీరాములు, భాస్కర్, చక్రధర్, నరసింహులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణుని జీవిత కథ అందరికీ ఆదర్శం

విశాలాంధ్ర-ధర్మవరం : శ్రీకృష్ణుని జీవిత కథ అందరికీ ఆదర్శమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన్ రెడ్డి తెలిపారు. పట్టణం లోని కొత్తపేటలో గల గీతా మందిరం ఆలయము చెరువు కట్ట వద్ద గల శ్రీకృష్ణుని ఆలయానికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులను పొందారు. అనంతరం మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పట్టణంలోని వివిధ ఆలయాల్లో ఘనంగా నిర్వహించడం సంతోష దాయకమన్నారు. శ్రీకృష్ణుని మంచి మార్గంలో నడవాలని తెలిపారు. కుటుంబంలోని వారందరూ చిన్న వయసు నుంచే తమ పిల్లలకు దైవభక్తి నేర్పాలని తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలను కూడా ఇనుమడింప జేటట్లు తల్లిదండ్రుల కృషి ఎంతో అవసరమని తెలిపారు.

ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కోట, బ్రాహ్మణ వీధిలో గల శ్రీ వెన్న ముద్దల వేణుగోపాల స్వామి ఆల యంలో ఈనెల 26, 27వ తేదీలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆలయ పాలక మండలి ఆలయ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. చివరి రోజు ఆలయంలో శ్రీకృష్ణ ఉత్సవ విగ్రహానికి అర్చకులు అభిషేకాలు పూజలు నిర్వహించారు. అర్చకులు సత్యనారాయణ, వారి శిష్య బృందం అభిషేకా లు, రుక్మిణి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా సాంప్రదాయ పద్ధతిలో కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీకృష్ణ భగవానుల విగ్రహ దాతలుగా బందారు రత్నమ్మ,బందారు శ్రీనివాసులు, రుక్మిణీ దేవి విగ్రహ దాతలుగా మధురిమ, డాక్టర్. ఎస్.ప్రవీణ్ కుమార్ యూఎస్ఏ, అన్న సంతర్పణ దాతలుగా కీర్తిశేషులు గంజికుంట రంగనాయకులు సతీమణి, కీర్తిశేషులు విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారులు గంజికుంట శ్రీధర్ బాబు, గంజికుంట కిషోర్ బాబు వ్యవహరించారు. అనంతరం దాతల పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శేషగిరిరావు, కార్యదర్శి కీర్తిశేషులు నాగరాజు కుమారుడు శేషసాయి, కోశాధికారి వేణుగోపాల్, ట్రస్టు కార్యదర్శి తీర్థాల రమణ కోశాధికారి సుమంత్ కుమార్ డైరెక్టర్లు సత్యనారాయణ రావు రామారావుతో పాటు ధార్మిక జ్ఞాన ప్రకాశం పాలకమండలి పి.నాగరాజు, వేణుగోపాల్ దేవతా నాగరాజు పాల్గొన్నారు.

మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికులపై తేనెటీగల దాడి..

- సకాలంలో తప్పించుకున్న కార్మికులు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని సంజయ్ నగర్‌లో గల బిఎస్సార్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఓవర్ హెడ్ ట్యాంక్ లీకేజీ ఉండడంతో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ కార్మికులు ఆరుగురు అక్కడికి వెళ్లి తమ విధులను నిర్వర్తిస్తుం డగా, అనుకోకుండా తేనెటీగలు ఆరు మందిపై దాడి చేయగా, సకాలంలో వాటి నుండి తప్పించుకొని వెళ్లిపోయారు. తేనెటీగల దాడులకు గురి అయిన కార్మికులు చంద్రశేఖర్, వన్నూరప్ప, శంకర, ఎస్. పెద్దన్న ,కే. పెద్దన్న, నరేష్‌లు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని తగిన వైద్య చికిత్సలను అందుకున్నారు. వైద్యులు వైద్య చికిత్సలు అందించిన తర్వాత వారు మాట్లాడుతూ ప్రాణాపాయం ఏమీ లేదని తెలిపారు. తగిన చికిత్సలు అందించి డిశ్చార్జ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

అతిసార, సీజనల్ వ్యాధులు అరికట్టండి

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని రత్న గిరి గ్రామంలో తాగు నీటి పైప్‌లైన్ల లీకేజీపై మంగళవారం నియో జకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పర్యటిం చారు. తొలుత కొల్లా పూర్ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ పంచాయతీకి మంజూరైన నూతన ట్రాక్టర్‌ను ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. గ్రామంలో పర్యటించి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో అతిసార, సీజనల్ వ్యాధులు ఎక్కువగా సంక్రమిస్తున్నాయని, వాటిని అరికట్టడా నికి వైద్య సిబ్బంది రోగులను గుర్తించి వైద్యం అందించాలన్నారు. డయేరియా అంటు వ్యాధులు ప్రబలకుండా డ్రైనేజీ, మురుగును తొలగించాలన్నారు. స్థానిక ఎంపీడీవో అజాద్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మనునాయక్, ఏవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రచన, సచివాలయ సిబ్బందితో కలిసి పరిశీలించి స్వచ్ఛత పరిశుభ్రత పాటించాలని, తాగునీటి పైప్ లైన్ లీకేజీ లేకుండా మరమత్తు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ దాసిరెడ్డి,బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.యన్ గురుమూర్తి,అగళి జడ్పిటిసి ఉమేష్, మాజీ జెడ్పీటీసీ సన్నతిమ్మప్ప,సర్పంచ్ చిన్నరంగప్ప,తెదేపా మండల కార్యదర్శి జి.కె ఈరన్న, క్లస్టర్ ఇంచార్జ్ భరత్ కుమార్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బాలకృష్ణ, నియోజకవర్గ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, టీడీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ అపూర్వ భారత్ సేవలు మరవరానివి

ఆత్మీయ వీడ్కోలు సభలో వక్తలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భారత్ బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళు తున్నందున మంగళవారం డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులు ఆయనకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. సబ్ కలెక్టర్ కార్యాలయం లోని భువన విజయంలో ఏర్పాటు చేసిన సభలో అపూర్వ భారత్ మాట్లాడుతూ నేను మొదటి ఐఏఎస్ అయిన తర్వాత తొలి పోస్టింగ్ పెనుకొండకు ఇచ్చారని, ఇక్కడ ప్రజలు చాలా మంచివారని, అధికారులు రాజకీయ నాయకుల సహకారంతో ఎక్కడ ఎటువంటి సంఘటన జరగకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశామని, అలాగే ఆంధ్రప్రదేశ్లో రాయలసీమ జోన్ ప్రత్యేకమైనదని, వేరే రాష్ట్రాల కంటే రాయలసీమ ప్రజలు చాలా ప్రేమానురాగాలు పంచుతారని, ఒక మాట మీద నిలబడే వ్యక్తులని అన్నారు. తనకు ఎంతగానో సహకరించి డివిజన్లో మంచి పేరు రావడానికి కృషి చేసిన అందరికీ పేరుపేరునా ధన్య వాదాలు తెలిపారు. అలాగే అధికారులు సబ్ కలెక్టర్ నుంచి జాయింట్ కలెక్టర్గా సత్యసాయిజిల్లాకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డివిజన్లోని తాహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ కింద ఐదు పాఠశాలల ఎంపిక ..

విశాలాంధ్ర-కొత్తచెరువు: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ కింద రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని చిగిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల పరిగి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూ లమతి, గురుకుల పాఠశాల కొడిగినహళ్లి, పరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసినట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మురారి యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో రాణించిన క్రీడాకారుల ప్రతిభ ఆధారంగా జిల్లాకు ఐదు పాఠశాలలు ఎంపిక చేస్తారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా ప్రతి జిల్లాకు ఐదు పాఠశాలలకు క్రీడ ప్రతిభావాలను జిల్లా అధికారుల నుంచి ఇవ్వడం జరుగుతుంది. జిల్లా విద్యాశాఖ అధికారులు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ ఎంపిక చేస్తారని మురారి యాదవ్ తెలిపారు.

పశువులను ఇంటి వద్దనే కట్టేసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-హిందూపురం : మున్సిపాలిటీ పరిధిలో పశువులు రోడ్లపై రావడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాలకు కారణం పశు వులనే అని, పశువుల యజమానులు పశువులను వారి ఇంటి వద్దనే కట్టేసుకోవాలని, పట్టణంలోని ప్రధాన వీధుల్లో మున్సిపాలిటీ వాహనంచే మైకు ద్వారా మంగళవారం పశువుల యజమానులకు మున్సిపల్ అధికారులు తెలియజేశారు. ఎనౌన్స్మెంట్ తర్వాత కూడా పశువులను రోడ్లపై వదిలినట్లయితే మున్సిపల్ అధికారులు పశువులను స్వాధీనం చేసుకుంటారని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

సమన్వయంతోనే అభివృద్ధి సాధిద్దాం

- మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బాలయ్య ఇలాకాలో చిలమత్తూరుకు మంగళవారం మంత్రి హోదాలో తొలిసారిగా విచ్చేశారు బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా సవిత. టిడిపి, బిజెపి ,జనసేన, నాయకులతో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సమిష్టి కృషితో గ్రామాల అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు మంత్రి. చిలమత్తూరు మండల్ వ్యాప్తంగా నెలకొన్న సమస్యలను స్థానిక నాయకులతో అడిగి తెలుసుకున్నారు మంత్రి సవిత. నియోజకవర్గ, మండలంలోని సమస్యలను దశలవారీగా బాలకృష్ణ సారథ్యంలో గణనీయమైన అభివృద్ధి సాధించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ పరిధిలో ఉన్న సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కూటమి నాయకులకు విజ్ఞప్తి చేశారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిస్థాయి లో సాధిస్తామని మంత్రి మరోసారి నాయకులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, అంజనప్ప, నందీష్, అశ్వత్థప్ప, బేకరీ గంగాధర్, మల్లికార్జున, ఆదిమూర్తి, శివప్ప, ముద్దన్న, గంగాధర్ పాల్గొన్నారు.

ఉగ్రారంపల్లి పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు...

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలం వానవోలు గ్రామపంచాయతీ ఉగ్రారంపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉదయం పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా ఆశీర్వాదం ఫేస్ వెల్ఫేర్ సొసైటీ వారి అద్వర్యంలో కంటి పరీక్షలు ,కంటి ఆపరేషన్, చెవి పరీక్షలు పాఠశాలలో విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు, అవసరమైన వారికి వైద్య శిబిరం నందు కంటి డ్రాప్స్ ఇవ్వడం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఎవరికైనా ఆపరేషన్ అవసరం ఉంటే పుట్టపర్తికి వెళితే అక్కడ ఆపరేషన్ అల్ట్రా మిషన్ కంటి హాస్పిటల్ సత్యమ్మ గుడి సర్కిల్‌లో ఉచితంగా చేస్తారు, అని వివరించారు గోరంట్లలో ఉన్న ఆరోమా హాస్పిటల్ వారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

డాక్టర్ బొగ్గు సురేష్ అధ్వర్యంలో డాక్టర్ ప్రవల్లిక, సుధాకర్, లిఖిత, సాయి మోహన్, అమృత వర్షిణి, దేవరాజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేష్ ఉపాధ్యాయురాలు ఆయాషా, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు నాగేష్ పాఠశాల తరపున వైద్య సిబ్బందికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

రెవెన్యూ సదస్సులకు సిద్ధం కండి.. కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి : త్వరలో జరిగే రెవెన్యూ సదస్సులకు తగిన ప్రణాళికలతో సిద్ధంగా కావాలని కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టరు జిల్లాలో జరిగే గ్రామ సదస్సులు, ఉపాధి హామీ పథకం, ఎన్టీఆర్ భరోసా, సీజనల్ వ్యాధులపై సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంచార్జ్ డిఆర్ఓ భాగ్యరేఖ, డి ఆర్ డి ఏ పిడి నరసయ్య, డ్వామా పిడి విజయేంద్ర ప్రసాద్, డిపిఓ విజయకుమార్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్లకు, ఎంపీడీవోలకు, పంచాయతీరాజ్ అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో దశ దిశ నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజల వద్దకే పాలన తరహాలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించా లన్నారు. త్వరలోనే తేదీలను ప్రకటిస్తామన్నారు. రెండు రోజుల ముందే రెవిన్యూ మ్యాప్‌లను ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. సదస్సు లకు రెవిన్యూ, రిజిస్ట్రేషన్, అటవీ, దేవాదాయ, వక్ఫ్ శాఖల అధికారులతో పాటు మండల గ్రామస్థాయి అధికారులందరూ పాల్గొనాల్సి ఉంటుందన్నారు. భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్ల మార్పులు, సరిహద్దు సమస్యలు, విస్తీర్ణంలో తేడాలు, రికార్డులలో తప్పులు తదితర అంశాలపై చర్చలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా విధివిగా పనులు కల్పించాలన్నారు. ఇప్పటివరకు 70 శాతం పనులు మాత్రమే జరిగాయన్నారు. ధర్మవరం, ముదిగుబ్బ ప్రాంతాల్లో 5 వేల ఎకరాల్లో గుంతలు తవ్వే పనులు చేపట్టాలన్నారు. ప్రతిరోజు డీపీఓ ఆధ్వర్యంలో చేపట్టవలసిన పనులపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలన్నారు. ఎన్టీఆర్ భరోసా, 1వ తేదీన ఉదయం 5:30 గంటలకే పింఛన్ల పంపిణీ చేపట్టాలన్నారు. జేసీ మాట్లాడుతూ, కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి జారీ చేయాలన్నారు.

ధర్మవరంలో ఎన్‌ఫోర్సుమెంట్ దాడులు..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని రామ్‌నగర్, కొత్తపేట, పోతుకుంట లలో గల ఫ్యాక్టరీలను తిరుపతికి చెందిన హ్యాండ్లూమ్స్ ఆర్‌డిడి అధికారి రాజారావు ఆకస్మిక ంగా తనిఖీ చేశారు. రిజర్వేషన్ చట్టం ప్రకారం నిబంధనలు పాటిస్తున్నారా అని ఆరా తీశారు. ఇందులో రామ్ నగర్ కు చెందిన పెద్దరాజు ఫ్యాక్టరీలో ప్యూర్ టు ప్యూర్ చీరలు నేస్తున్నారని గుర్తించి అతనిపై టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించారు. తమ ఆకస్మిక తనిఖీలు పసిగట్టి పట్టణంలోని పలు వ్యాపారస్తులు ముందుగానే తెలుసుకొని తాళాలు వేసుకొని వెళ్లిపోయారని, ఇకనుంచి ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు దాడులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం ధర్మారంలో ఏడీగా సుబ్రహ్మణ్యాన్ని నియమించామని ప్రజలు ఏదైనా ఫిర్యాదులు తెలియజేయాలంటే వారికి తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా నాగులూరు గ్రామంలోని జింక రామాంజనేయులు ఫ్యాక్టరీని కూడా ఆకస్మికంగా తనిఖీ చేశామని, వాటి వివరాలను అక్కడ జరుగుతున్న వాటిని జిల్లా ఉన్నతాధికారులకు సంబంధిత మంత్రికి కూడా తమ సమాచారాన్ని అందిస్తున్నామని తెలిపారు. కానీ ఇటీవలే జింకా రామాంజనేయులు ఫ్యాక్టరీ పై పలు ఆరోపణలు, పలు పత్రికల్లో వచ్చాయని, ఆయనపై సిపిఐ సిపిఎం పార్టీ నాయకులు తప్పనిసరిగా చర్యలు తీసుకొని చేనేత కార్మికు లను ఆదుకోవాలని కోరిన సంగతి తెలిసిందే. జింక రామాంజనేయులు ఫ్యాక్టరీ ఆ అధికారి పూర్తి వివరాలు తెలియజేయలేదు. నివేదికను మంత్రి సవిత దృష్టికి తీసుకొని వెళ్లి వారి ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నై రీజినల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ మనోహర్, టెక్నికల్ ఆఫీసర్ షణ్ముగం, స్థానిక ఎయిర్ఫోర్స్మెంట్ ఏడీ సుబ్రహ్మణ్యం, డెవలప్మెంట్ ఆఫీసర్ భాస్కర్, డిప్యూటీ అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సీనా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్ల దొంగ అరెస్ట్ ..రూ.94 వేల సొమ్ము రికవరీ

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి పట్టణ పరిసర ప్రాంతాలలో ఇంటికి నీరు తోడే మోటర్లు ఎత్తుకెళ్లిన దొంగను అరెస్టు చేసినట్లు సీఐ సునీత తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్ లో సిఐ విలేకరులతో మాట్లాడుతూ ఇంటికి అవసరమయ్యే నీటిని తోడే మోటార్లను దొంగలించిన కుంచపు గురుమూర్తి అనే వ్యక్తిని అరెస్టు చేసి సొమ్ము రికవరీ చేశామన్నారు. మొత్తం 19 మోటార్లకు గాను 16 మోటార్లను రికవరీ చేశామని వాటి విలువ 94 వేలు ఉంటుందన్నారు. నల్లమాడ మండలానికి చెందిన ఈ ముద్దాయి స్వతహాగా ఎలక్ట్రిషన్ కావడంతో సులభంగా ఇంటి ముందర ఉన్న మోటార్లను రాత్రి సమయంలో సులభంగా దొంగలించాడన్నారు. ఈరోజు ఉదయం ప్రశాంతి పెట్రోల్ బంక్ సమీపంలో మాకు వచ్చిన సమాచారం ప్రకారం అరెస్టు చేశామన్నారు. ఈ కేసును చేదించిన ఏఎస్ఐ గంగన్న, పోలీస్ సిబ్బంది మధు, మురళి, నరసింహ, తదితరులను సిఐ అభినందించారు. ముద్దాయిని కోర్టులో హాజరు పరుస్తామని సీఐ తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 28, ఆగస్టు 2024

చేనేత కార్మికులను, చేనేత పరిశ్రమను ఆదుకోవాలి

- సీఐటీయూ ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం : చేనేత కార్మికులను చేనేత పరిశ్రమను ఆదుకోవాలని సిఐటియు నాయకులు, ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఆఫీసులో విలేకరులతో మండల కన్వీనర్ జె.వి.రమణ, సిపిఎం నాయకులు బాషా సిఐటియు మండల కోకన్వీనర్ అయూబ్‌ఖాన్. మాట్లాడుతూ దేశంలో ప్రధానమైన వృత్తి వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ ప్రధానమైన పరిశ్రమ అని, గత ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో వ్యవసాయానికి సాగు సాయం కోసం ప్రతి సంవత్సరం ఉచితంగా 20 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ మన దేశంలో ప్రధానమైన వృత్తి అని, అటువంటి చేనేత వృత్తి ఈరోజు పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోవడం జరిగిందని, చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోవడంతో కార్మికులు వలసల బాట పట్టుచున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది కార్మికులు అప్పుల బాధ భరించలేక, ఆత్మాభిమానాన్ని చంపుకోలేక, ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమని తెలిపారు. చేనేత పరిశ్రమకు అనుబంధ కార్మికులు రంగుల అద్దకాలు చేసేవారు, జాకార్డ్ కట్టేవారు, అచ్చులు కట్టేవారు, వార్పులు పట్టేవారు ,తదితర కార్మికులను కూడా చేనేత కార్మికులుగా గుర్తించి, వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారికి కూడా ప్రభుత్వం సంవత్సరానికి 24 వేల రూపాయల చొప్పున మంజూరు చేయాలి అని తెలిపారు. గత ప్రభుత్వం చేనేత కార్మికుల ఇబ్బందులను గుర్తించి, ప్రతి సంవత్సరం వారి బ్యాంకుల ఖాతాలోకి 24 వేల రూపాయలు జమ చేసేవారని, అదే విధంగా కూటమి ప్రభుత్వం కూడా కార్మికులను ఆదుకోవడం కోసం 24 వేల రూపాయలు కార్మికుల బ్యాంకుల ఖాతాల్లోకి జమ చేయాలని,200 యూనిట్స్ వరకు విద్యుత్తును చేనేత కార్మికులకు ఉచితంగా ఇవ్వాలని, ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్ ను ధర్మవరంలో ఏర్పాటు చేయాలని, ఎన్ హెచ్ డి సి.ని పునరుద్ధరించి, రేషం వార్పు సబ్సిడీతో ఇవ్వాలని, సెంట్రల్ సిల్క్ బోర్డు ద్వారా కార్మికులకు పనిముట్లు అందజేసి చేనేతలను ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు.

మహాత్మా గాంధీ బంకర్ యోజన పథకం ద్వారా ఆత్మహత్య చేసుకున్న ప్రతి చేనేతకార్మికుడి కుటుంబానికి 5 లక్షల రూపాయలు భీమా మంజూరు చేయాలని, కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని, ముద్ర రుణాలు మంజూరు చేయాలని ,ఒక లక్ష రూపాయలు వరకు రుణమాఫీ చేయాలని మొదలగు ప్రధానమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి చేనేత పరిశ్రమను, చేనేతకార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వానికి కార్మికుల తరఫున సిఐటియు, ఏపీ చేనేత కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు. కార్మికులను ప్రభుత్వం ఆదుకోని పక్షంలో కార్మికులను కలుపుకొని రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ ఆదినారాయణ, చేనేత సంఘం నాయకులు వెంకటస్వామి పాల్గొన్నారు.

దులీప్ ట్రోఫీకి విజయ్‌కుమార్ ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర-కొత్తచెరువు: అనంతపురం వేదికగా సెప్టెంబర్ ఐదు నుంచి 22 వరకు జరుగు దులీప్ ట్రోఫీ భారత క్రికెట్ క్రీడాకారులు పాల్గొనే టోర్నమెంట్‌కి కొత్తచెరువు మండల క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్ కుమార్ ప్రెస్ అండ్ పబ్లిసిటీ మీడియా ఫోటోగ్రాఫర్స్ కమిటీ మెంబర్‌గా ఎన్నిక అవడం జరిగింది. దులీప్ ట్రోఫీ టోర్నమెంట్లో విజయ్‌కుమార్ మీడియాకు సంబంధించిన కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారని, జిల్లా క్రికెటర్ అసోసియేషన్ సెక్రటరీ మధు ఆచారి తెలిపారు. విజయ్‌కుమార్, దులీప్ ట్రోఫీకి ప్రెస్ కమిటీ మెంబర్గా ఎన్నిక కావడం పట్ల మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు రాజీవ్, శ్రీనివాసులు, భాస్కర్ బాబు, హర్షం వ్యక్తం చేశారు.

ప్రైవేట్ పాఠశాలల కమిటీ ఏర్పాటు..

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని శాంతిని కేతన్ హై స్కూల్‌లో పెనుకొండ పరిశీలకులు కే.ర్. వేణుగోపాల్, అపోస్మా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, ఎస్ రియాజ్ అప్పుస్మా శ్రీ సత్య సాయి, డిస్ట్రిక్ట్ సెక్రటరీ అధ్యక్షతన అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుకొండ అసెంబ్లీ జోన్ ప్రైవేట్ పాఠశాలల ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.లక్ష్మీపతి, గౌరవాధ్యక్షుడిగా ఘనగిరి ఇలియాజ్, కార్యదర్శిగా జె.శ్రీకాంత్‌రెడ్డి, కోశాధికారిగా పి.ఎన్. రాజు, ఉపాధ్యక్షుడు కె.వి.మల్లికార్జున, ఇసి సభ్యులుగా మౌలాలి, ఆర్కే తిమ్మారెడ్డి, ఉదిత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో మంత్రి సవితమ్మని కలిసి ప్రైవేట్ స్కూళ్ల సమస్యలను పరిష్కరించాలనీ వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించారు.ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

వైభవంగా తోటప్పజ్జ స్వామి రథోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని బొల్లనగుడ్డంలో వెలసిన తోటప్పజ్జ స్వామి 47వ పుజోత్సవాలో భాగంగా మంగళవారం వైభవంగా తోటప్పజ్జ రథోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉదయం నుంచి స్వామివారికి పవిత్ర గంగా జలాభిషేకం, పంచామృతాభిషేకం, రుద్రహెూమం, ప్రత్యేకాలంకరణ, పుష్పాలంకరణ నిర్వహించచారు. ఈ సందర్భంగా ఆవరణలో గత 18 రోజులుగా జరుగుతున్న మృత్యుంజయ లీలా విసానం పురాణ పఠనం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తోటప్పజ్జ రథోత్సవంను రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు, ఆలయ నిర్వాహకులు ,భక్తులతో కలిసి లాగి ప్రారంభించారు. కర్ణాటక ఆంధ్ర ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు భారీ సంఖ్యలో రథోత్సవం లాగే కార్యక్రమంలో పాల్గొన్నారు. పురాణ పఠనం, రాత్రి అఖండ భజనలు జరిగాయి. తోటప్పజ్జ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, తెలుగు రైతు తాలూకా అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, ముల్లంగి నారాయణస్వామి, కొత్తపల్లి మల్లికార్జున, కొత్తపల్లి మహేంద్ర, గోపాల్, మల్లికార్జున, వన్నూరు స్వామి పాల్గొన్నారు.

పాఠశాలలో డ్రైనేజ్ నీటి సమస్యను పరిష్కరించండి...

విశాలాంధ్ర-రొళ్ల : మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రోడ్డులో కాలువల సమస్య ఉండడంతో రోడ్డులోని వర్షపు నీరు పాఠశాల తరగతి గదిలోకి చేరడంతో ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ ఆయా గంగమ్మ సాయంతో ఆ వర్షపు నీటిని ఆ మురుగు నీటిని తొలగిస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ నరేష్ కోరారు. వారు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు.

టిడిపి సీనియర్ కార్యకర్తకు నివాళులు అర్పించిన పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలం మంగళమడక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వెంగముని మృతిచెందిన విషయం తెలుసుకొని వెంగముని భౌతిక కాయానికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లికిచెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, అన్ని వర్గాల్లో పేరుగాంచిన పట్టుచీరాల వ్యాపార వేత పల్లా లక్ష్మీనారాయణ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, జిల్లా టిడిపి అధ్యక్షుడు వడ్డీ అంజినప్ప, కౌన్సిలర్ డీఈ. రమేష్, కురుబ వెంకటేష్, మృతి చెందిన కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు.

టోల్ గేట్‌లో స్థానికులకు ఫీజు మినహాయింపు..

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని నేషనల్ హైవే ప్రధాన రహదారి కోడికొండ మడకశిర మీదుగా కర్ణాటక రాష్ట్రం శిర నేషనల్ హైవే రోళ్ళ టోల్ గేట్లో స్థానిక వాహన దారుల దగ్గర టోల్ ఫిజ్ వసూలు చేస్తున్నారని మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకుపోవడంతో సంబంధిత హైవే అధికారులతో మాట్లాడి స్థానికుల దగ్గర టోల్ ఫీజు వసూలను చేయరాదని సంబంధిత అధికారులను ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా టోల్ గేట్ లో ఉన్న ఉద్యోగులు స్థానికులు ఆధార్ కార్డు చూపిస్తే టోల్ గేట్ రుసుము నుండి మినహాయింపు చేస్తామని తెలియజేశారు. వెంటనే సమస్య పరిష్కరించినందుకు స్థానిక ప్రజలు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని జనహిత సొసైటి ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి పరీక్ష , హెల్త్ క్యాంప్ చేపట్టుచున్నట్లు డాక్టర్. క్రిష్ణ మోహన్ జింకా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మోగా ఐ క్యాంప్ ను పరిగి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించబడునని, ఈ సదవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగపరచుకోవాలని, కంటి పరీక్షలకు హాజరయ్యే వారు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఒరిజినల్ తీసుకురావాలని కె.సతీష్ కుమార్, ఎ.నాగరాజు, ఆదర్శ్ బాబి తెలిపారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-అగళి : సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి షమివుల్లా తెలిపారు. మండల పరిధిలోని కసాపురం, హల్లికేరా గొల్లహట్టి గ్రామాలలో మంగళవారం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామంలో పురవీధులగుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మడకశిర తాలూకా మలేరియా సబ్ యూనిట్ అధికారి షమీవుల్లా వ్యాధులపై ఇంటింటా సర్వే చేపట్టారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని పరిసరాల పరిశుభ్రతను పాటించాలని నీటి నిలువ లేకుండా చూసుకోవాలని తెలిపారు. దోమలు వృద్ధి చెందుతాయన్నారు. దోమతెరలు వాడాలన్నారు. కార్యక్రమంలో పి.హెచ్.ఎన్ లక్ష్మీదేవి సూపర్వైజర్ నరసారెడ్డి జయమ్మ ఆరోగ్య కార్యకర్తలు సుందరయ్య, సుబ్బయ్య, రాజు, భూషణ్ నాయక్ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-గుత్తి: ఎయిడ్స్‌పై పద్మావతి స్కూల్‌లో మంగళవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటేసులు హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ రమేష్, ఏఎన్ఎం కవిత హెచ్.ఐ.వి/ఎయిడ్స్ హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపరాదని, క్షయ వ్యాధి సంబంధం, సుఖ వ్యాధుల చికిత్స, కండోమ్ ఉపయోగం వివరించారు. కార్యక్రమంలో సందీప్ కుమార్ ఏఎన్ఎం కవిత, ఓఆర్‌డబ్ల్యూ, కృష్ణవేణి, రాధకుమారి, లావణ్య, విద్యార్థి, విద్యార్థినీలు, స్కూల్ కరస్పాండెంట్ బాబాపక్రుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోమలు అత్యంత ప్రమాదకరం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: దోమలు అత్యంత ప్రమాదకరం దోమ కాటు వల్ల విష జ్వరాలు ప్రబలుతాయని బొమ్మనహాళ్ హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, జైనాబి అన్నారు. మంగళవారం ఉద్దేహాల్ గ్రామంలో దోమల వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి నీరు ఉంటే దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలాంటి విశ్వ జ్వరాలు వస్తున్నాయన్నారు. దోమతెరలు వాడాలని సూచించారు. కార్యక్రమంలో సి హెచ్ఓ నాగమణి, ఆశా వర్కర్లు,ఈరమ్మ, లక్ష్మి, హరిత, లక్ష్మి పాల్గొన్నారు

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్ : చిలమత్తూర్ పంచాయతీ పరిధిలోని టేక్ లోడ్ గురుకుల పాఠశాలలో మంగళవారం ఇటీవల విశాలాంధ్ర దినపత్రికలో కనిపించని బాలయ్య ఫోటో అనే కథనానికి మండల కన్వీనర్ రంగారెడ్డి స్పందించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చిత్రపటాన్ని పాఠశాల ప్రిన్సిపల్ జయ సింహ నాయుడు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఫోటోను అమర్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శాఖల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయండి ..

విశాలాంధ్ర-కొత్తచెరువు: శాఖల వారీగా మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి మండల నోడల్ ఆఫీసర్ సుబ్బారావు తెలిపారు. కొత్తచెరువులోని ఎంపీడీవో కార్యాలయంలో వికసిత్త ఆంధ్ర 2047 ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో జరగబోయే ఐదు సంవత్సరాల ప్లానింగ్ ను మండలంలోని రెవెన్యూ, వ్యవసాయ, విద్యుత్, ఉపాధి హామీ, ఐకెపి, హౌసింగ్, గణాంకాలు, మొదలైన వాటిపైన ప్రణాళికలు ఆయా శాఖల వారీగా సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పోటీ చేసి నివేదికల సిద్ధం చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో బారాన్ సాహెబ్, వ్యవసాయ అధికారి నటరాజు, ఏపీఓ నాగిరెడ్డి, ఏపీఎం రమణారెడ్డి, ఏఎస్ఓ గంగాధర్, విద్యుత్ ఏఈ వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలు ..

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: మండల వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో, మంగళవారం బాబాసాహెబ్ పల్లి, ఆకుతోటపల్లి గ్రామాలలో రైతులు సాగుచేసిన పంటలను, వ్యవసాయ శాఖ అధికారుల బృందం పంట కోత ప్రయోగాలను నిర్వహించారు. ఈ సందర్భంగా, వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ రైతులు, కుళ్లాయప్ప, సరస్వతమ్మ, సాగు చేసిన సజ్జ పంటను పరిశీలించి ఇంకా మంచి దిగుబడి గల పంటలను పండించేందుకు రైతులందరూ వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలను పాటించాలని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి ఇలియాజ్ మహమ్మద్, మండల ఏఎస్ఓ రామకృష్ణ శర్మ, వీఆర్ఓ లలిత, వి.ఆర్.ఏ రామాంజనేయులు, ఆర్ఎస్ కె లలిత, ఆంజనేయులు నాయక్ పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి..

అంగన్వాడి వర్కర్లకు సమావేశంలో సిపిడిఓ ధిల్లీశ్వరి

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళవారం ఐసిడిఎస్, సిడిపిఓ ధిల్లీశ్వరి ఆధ్వర్యంలో పామిడి, గుత్తి, గుంతకల్ మండలాల అంగన్వాడి వర్కర్లతో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్లతో సీపీడీఓ ధిల్లీశ్వరి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు సమయపాలన పాటించాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులు ఎప్పటికప్పుడు పరిశీలించా లన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నాగేశ్వరి, పుష్ప, గౌరీ, సాహిద, కృష్ణవేణి, అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

తుమ్మల మారమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలోని గ్రామ శివారులో వెలసిన తుమ్మ లమారమ్మ దేవాలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన, అభిషేకం తదితర పూజలు నిర్వహించారు.

దళితుల సమస్యలపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ లోని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కార్యాలయం నందు బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు న్యాయవాది శివరామకృష్ణఅతని బృందం వారు రాష్ట్ర మంత్రి సవితమ్మకి నియోజకవర్గంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ముఖ్యంగా రొద్దం మండలంలోని కంబాలపల్లి గ్రామం నందు దళితులు ఎదుర్కొంటున్న స్మశాన సమస్య గురించి, అలాగే పరిగి మండలం పైడేటి గ్రామంలోని దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పైన వినతి పత్రాన్ని న్ని అందజేశారు. ఈ సమస్యలపై రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది శివరామకృష్ణ, నాగరాజు, హనుమంతు, రామాంజనేయులు, రాందాస్, గంగాధర్ మరియు బహుజన చైతన్య వేదిక సభ్యులు పాల్గొన్నారు.

వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం..

విశాలాంధ్ర-బుక్కపట్నం: వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ 20 47పై మండల అధికారులకు మంగళవారం జిల్లా పరిశ్రమల అధికారి సయ్యద్ భాష ఆధ్వర్యంలో అధికారులకు అవగాహన కల్పించారు. సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల స్థాయి అధికారులతో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 2024, 29 ఐదు సంవత్సరాలలో మండల పరిధిలో చేయబోయే పనులకు, ప్రణాళికలు సిద్ధం చేసి, వికసిత్ ఆంధ్రప్రదేశ్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, వ్యవసాయ అధికారి సతీష్ బాబు, ఎంఈఓ గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

కారు బోల్తా పడి మహిళ మృతి..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ శివారులోని జాతీయ రహదారి 44 మీద మంగళవారం హైదరాబాదు నుంచి బెంగళూరు వెళ్తు త్వరలో ప్రయాణం చేస్తూ కారణం అనుకోకుండా బ్రేక్ వేయడంతో కారు పల్టీలు కొట్టి అందులో ప్రయాణిస్తున్న జయంతి(68) మృతి చెందారు. ఆమె భర్త వెంకటేష్ కారు నడుపుతున్నట్లు ఆయనకు చిన్నపాటి గాయా లతో బయటపడినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతి చెందిన జయంతి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆర్బీఐ క్విజ్ పోటీలలో అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొనాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : ఆర్బీఐ క్విజ్ పోటీలలో అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొనాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో భారతీయ రిజర్వ్ బ్యాంక్ 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న క్విజ్ పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ రిజర్వ్ బ్యాంక్ అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో కళాశాల విద్యార్థుల కోసం క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆర్బీఐ క్విజ్ అనేది విద్యార్థులలో రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక పర్యావరణ వ్యవస్థ గురించి మరింత అవగాహన కల్పించేందుకు సహాయపడుతుందన్నారు. బాధ్యతాయుతమైన ఆర్థిక ప్రవర్తనను పెంపొందించుకోవడానికి యువతను ప్రోత్సహించడం దాని ప్రజా అవగాహన ప్రచారాల ద్వారా డిజిటల్ ఫైనాన్షియల్ ఉత్పత్తులను సురక్షితమైన వినియోగానికి అలవాటు పడేలా చేయడం ఈ క్విజ్ ఉద్దేశమన్నారు. రాష్ట్ర మరియు జోనల్ స్థాయి రౌండ్‌లు జాతీయ ఫైనల్‌తో ముగుస్తాయన్నారు. జిల్లాలో 4 యూనివర్సిటీలు, 149 కాలేజీలు, 50 స్టాండ్ అలోన్ కాలేజీలు ఉన్నాయని, విద్యార్థులు అంతా ఇందులో పాల్గొనవచ్చన్నారు. రిజిస్ట్రేషన్లు ఇప్పుడు చేసుకోవచ్చని, మరియు పోటీలు సెప్టెంబర్ 2024లో ప్రారంభమవుతాయన్నారు. రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి కింద 2 లక్షల రూపాయలు, రెండవ బహుమతి 1.5 లక్షల రూపాయలు, 3వ బహుమతి 1 లక్ష రూపాయలు ఉంటుందన్నారు. జోనల్ స్థాయిలో మొదటి బహుమతి కింద 5 లక్షల రూపాయలు, రెండవ బహుమతి 4 లక్షల రూపాయలు, 3వ బహుమతి 3 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. జాతీయ ఫైనల్ పోటీలలో మొదటి బహుమతి కింద 10 లక్షల రూపాయలు, రెండవ బహుమతి 8 లక్షల రూపాయలు, 3వ బహుమతి 6 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు అంతా ఉపయోగించుకోవాలని కోరారు.

పింఛన్ల పంపిణీ పై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ : సెప్టెంబర్ ఒకటవ తేదీన పంపిణీ చేయనున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీపై మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులకు సచివాల సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో రామచంద్ర మాట్లాడుతూ సెప్టెంబర్ 1 వ తారీఖున ఉదయం 6 గంటల నుండి పెన్షన్ల పంపిణీ పింఛను దారుల ఇళ్ల వద్దకెళ్లి మధ్యాహ్నం 12 గంటల లోపల 100% పూర్తిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి చంద్రమౌళి,ఏవో జయరాములు పాల్గొన్నారు.

మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన స్వచ్ఛంద సంస్థలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణానికి చెందిన గుండమ్మ కుమారుడు కృష్ణయ్య(44) అనారోగ్యంతో మంగళవారం మరణించాడు, అంత్యక్రియలు నిర్వహించడానికి ఎవరు ముందుకు రావకపోవడంతో స్థానికులు గమనించి ఆపద్బాంధవ ట్రస్ట్ కి అలాగే రాఘవేంద్ర ట్రస్టు స్థానికులు సమాచారం ఇవ్వడంతో వారు గ్రామ కార్యదర్శి గౌస్ సాహెబ్ విషయాన్ని తెలిపి హిందు స్మశాన వాటికలో అంత్యక్రియలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర ట్రస్ట్ అధ్యక్షులు నర్రా కేసన్న, ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులు ,వేల్పుల మురళి, నూర్ బాష, నవీన్,భీమేష్, అశోక్, బెల్గాల్ భాషా, రమేష్, స్థానికులు ఎర్రి స్వామి, నవత తిప్పయ్య, సుదర్శన్, దస్తగిరి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని ఆత్మా రామాలయంలో శ్రీ కృష్ణ జన్మా ష్టమి సందర్భంగా మంగళవారం శింగనమల యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని సర్వాం గసుందరంగా అలంకరించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులురామాలయం దగ్గర నిర్మించిన శ్రీకృష్ణ మండపానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.